



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 03 జూన్ 2025 పేజీలు 05








## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం

### లాభసాటి వ్యవసాయానికి సోపానం

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, నోడల్ అధికారి డా. ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి పాల్గొన్నారు. ( మిగితా...2లో )

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ

## దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య**

**నిర్మల్ ,జూన్02,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా





నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ

## దినోత్సవం వేడుకలు

**- తెలంగాణ ప్రజల దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం - అమరవీరుల త్యాగాల ఫలిత గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది- డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్**

ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:



కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. (మిగితా.. 3లో )

నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే

## సామాజిక బాధ్యత సింగరేణిది

**- సౌర సాంకేతిక నిపుణుల శిక్షణ ప్రారంభం**

**- జిఎం జి దేవేందర్**

**మందమర్రి, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి పరిసర ప్రాంతంలోని స్థానిక నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా తీసుకుందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. సోమవారం ఏరియాలోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అండర్ ఎస్సీసీఎల్ - సిఎస్ఆర్ మందమర్రి ఏరియా, రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెనర్షిప్ (ఆర్ డి ఎస్ డి ఈ) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోలార్ టెక్నీషియన్ కోర్సును మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ సోలార్ టెక్నీషియన్ కోర్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి & సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సూచనల మేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి




చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, స్థానికంగా ఉండేటటువంటి నిరుద్యోగ యువత & సింగరేణి ప్రభావిత ప్రాంత పిల్లలు, ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ శిక్షణానంతరం ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ తమ భవితకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎంవిటిసి మేనేజర్ శంకర్, జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ టెక్నీషియన్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సుంకిడిలో ధర్నా చేపెట్టిన

## బీఆర్ఎస్ నాయకులు

**- జోన్న రైతుల పక్షాన తలమడుగు, తాంసి మండల బీఆర్ఎస్ నాయకుల ధర్నా**

**తలమడుగు జూన్ 2 సూర్య మేజర్ న్యూస్:**


ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేసుకొని నెల పూర్తి కావొస్తున్న రైతులకు డబ్బులు చెల్లించట్లేదని బీఆర్ఎస్ పార్టీ తలమడుగు, తాంసి మండల నాయకులు సోమవారం తలమడుగు మండలంలోని సుంకిడి చౌరస్తాలో బైఠాయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారం చేపట్టినప్పటినుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఈరోజు అన్నం పెట్టే రైతన్నలను సైతం మోసం చేసిందన్నారు. రైతుల వద్ద జొన్నలు కొనుగోలు చేసి నెల పూర్తి అయిన కూడా ఇప్పటి వరకు డబ్బులు చెల్లించట్లేదని మండిపడ్డారు. కొనుగోలు చేసిన జొన్నలను తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.



## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**బేల, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం నుండి బేల మండలంలో ప్రారంభమవుతాయని తహశీల్దార్ రఘునాథ్ రావ్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు టీమ్ లుగా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు. ఏ రోజు ఎ గ్రామంలో ఉందో ఆ వివరాలతో కూడిన ప్లెక్సీ లు ఇప్పటికే పలు చోట్ల ఏర్పాటు చేశామని, రైతులకు ఏదైనా భూ సమస్యలుంటే ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.



సూర్య

మంగళవారం 03 జూన్ 2025

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న 2,3 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, తద్వారా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. రైతు సోదరులు ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని,విత్తనం



వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ వర్సిటీలో రూపుదిద్దుకున్న నాణ్యమైన విత్తనాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్తున్న వర్సిటీ శాస్త్రవేత్తల ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయ అధికారులు మహేందర్, కృష్ణ, రజిత,ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ



రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్టసందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ



భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు.నిర్మల్ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# హట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తిర్యాణి తహసిల్దార్ శ్రీనివాస్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో



మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వినయ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సారా రమేష్ గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా మలి విడతలో మంజూరైన 96 ఇంద్రమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ వందన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఖానాపూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన అమ్మ సోనియమ్మ అని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం నడుస్తుంది అని, ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.ఇందులో దోనికేని దయానంద్, నిమ్మల రమేష్, రాజుర సత్యం,అబ్దుల్ మజీద్, గంగ నర్సయ్య, కావాలి సంతోష్, ఖానాపూర్ పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**మంచిర్యాల టౌన్, జూన్ 2,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ అమరవీరులకు,తెలంగాణ చిన్నమ్మ కీ శే సుస్మా స్వరాజ్ కి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ ఏర్పడినాక మిగులు బడ్జెట్



ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బి ఆర్ ఎస్ ని నిలదీసారు. కాంగ్రెస్ పార్టీ తన స్వలాభం కోసం, కేవలం ఎన్నికల్లో గెలవడానికి ఆరు గ్యారెంటీలు,66 అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది అన్నారు.ఎన్నికల్లో గెలిచి 18 నెలలు అయినప్పటికీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తే, ప్రభుత్వం అప్పుల్లో ఉంది అంటున్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి పైసా లేదు అని తెలంగాణ ముఖ్యమంత్రి అనడం,తన సిగ్గుమాలిన,మోసపూరిత చర్య అని అన్నారు.చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని,మళ్లి ఎన్నికల్లో చేయగల హామీలు చెప్పి పోటీ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్నారాజా సిసోడియా,పురుషోత్తం జాజు,గోలి రాము,పట్టి వెంకట కృష్ణ,తుల ఆంజనేయులు,అమిరిశెట్టి రాజ్ కుమార్,పానుగంటి మధు,మోటపలుకుల తిరుపతి,జీవీ ఆనంద్ కృష్ణ,ముదాం మల్లేష్, జోగుల శ్రీదేవి,బోయిని హరి కృష్ణ,నాగుల రాజన్న,రెడ్డిమల్ల అశోక్,కుర్రె చక్రి,కాశెట్టి నాగేశ్వర్ రావు,కర్రె లచ్చన్న,గుర్రాల లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జన్నారం,జూన్ 02,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుకలను సోమవారం మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల వారు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 29 పంచాయతీల కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జనార్ధన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని ఉమశ్రీ, ఇంధన్ పల్లి, జన్నారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాల్లో రేంజ్ ఆఫీసర్లు కారం శ్రీనివాస్, సుష్మారావు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గుండేటి రాజ వర్ధన్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ అల్లం రవి, పొనకల్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రేగొండీ రాహుల్, అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆ పార్టీల మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, గుర్రం రాజారాం రెడ్డి, మున్నూరు కాపు మండల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు కాసేట్టి లక్ష్మణ్, మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు దాముఖ కరుణాకర్ లు జెండాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఆయా పార్టీల నాయకులు సిటీమల భరత్ కుమార్, మున్వర్ అలీ ఖాన్, సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్, మామిడిపల్లి ఇందయ్య, దుమల రమేష్, సయ్యద్ ఫసియుల్లా, సుల్వ జనార్ధన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సుతారి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com



## బెల్లంపల్లిలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం ప్రారంభం

**బెల్లంపల్లి, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రారంభోత్సవ ర్యాలీ




నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. జూన్ 2 నుంచి సెప్టెంబర్10 వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వందరోజుల ప్రణాళికలో పాలుపంచుకుంటామని, ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పట్టణంలో ఎంచుకున్న పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి వన మహోత్సవంతో పాటు మెప్మా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని మున్సిపల్, మెప్మా సిబ్బంది,తో కలిసి కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే






**కాగజ్నగర్, జూన్ 2 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ గర్ మండలంలోని వంజిరి గ్రామంలో ఇందిరమ్మఇండ్ల రెండవ విడుతలో మంజూరైన లబ్దిదారురాలు ఇప్ప పార్వతి ఇంటి నిర్మాణం కొరకు సిర్పూర్. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మంజూరీ పత్రము అందజేసి భూమి పూజ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మనోహర్ ఏడిఏ , కోట ప్రసాద్ ఎంపిడీఓ, హౌసింగ్ ఏఇ మహేష్, కార్యదర్శి శ్వేతా రాణి, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దస్తురాబాద,జులై 2 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సాయికుమార్, కేజీబీవీ లో స్పెషల్ ఆఫీసర్ తిరుమల,అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడిఓ రమేష్,ఐకేపీ కార్యాలయం లో ఏపీఎం గంగాధర్,జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్,,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ నాగరాజు, ప్రాథమిక పాఠశాల దస్తురాబాద్ లో ప్రధాన ఉపాధ్యాయులు కోట వేణు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్ టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఐలయ్య, అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండా లను ఎగురావేశారు.ఇట్టి కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ యాదవ రావు, ఎంపీడీఓ రమేష్, సీనియర్ సహాయకులు సంతోష్,ఎంపీవో రమేష్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్థిక రచన, ఆరోగ్య విస్తరణ అధికారి కన్నయ్య,, హెల్త్ సూపెర్వైసోర్ లలిత,సంతోష్,నాయకులు ,పంచాయతీ కార్యదర్శులు,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### - తెలంగాణ ప్రజల దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

### - అమరవీరుల త్యాగాల ఫలిత గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది-

### డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ చైర్మన్, తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ డా. బండ ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే నిరుపేదల సంక్షేమానికి ఆరు గ్యారెంటీలతో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహ జ్యోతి మొదలైన సంక్షేమ పథకాల ఫలాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించి అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్- 2047 విజన్తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సామాజిక పరిపాలన రంగంలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో విజన్ డాక్యుమెంటెను రూపొందించినట్లు ఇటీవల జరిగిన నీతి అయోగ సమావేశంలో వెల్లడించారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారం లోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20వేల 617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద యాబై ఒక్క వేల 523 మంది రైతులకు 465 కోట్ల రూపాయలు అందించడం జరిగినది. పేదల ఆకలి తీర్చడంలో పాటు వారి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పథకాలను అమలు చేస్తున్నాం. సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. పారదర్శకంగా కులగనన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 1 లక్ష 61 వేల 900 గృహాలలో సర్వే చేసి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది. ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ యువత ఉపాధి ఉద్యోగ కల్పననే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. మూడు లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం. రాష్ట్రంలో నిరుపేద లకు నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్రంలో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాం. గిరిజన ప్రాంతాలలో చెంచులకు 10వేల గృహాలు కేటాయించాం. ఆరోగ్యశ్రీ పథకంలో ఐదు లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో పాటు అదనపు వైద్య సేవలు పథకంలో చేర్చి పేదలకు వైద్యాన్ని చేరువలో ఉంచింది. అర్హులైన పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల ద్వారా సన్నం బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టింది. జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల ద్వారా నూతన రేషన్ కార్డుల కొరకు 12 వేల 338 దరఖాస్తులు రాగా 70 ఎన్ని శాతం ప్రక్రియ పూర్తి చేయబడి మిగిలినవి పరిశీలనలో ఉన్నాయి. సభ్యుల చేర్పుల కొరకు 18 వేల 43 దరఖాస్తులు రాగా స్వీకరించబడి 98 శాతం పూర్తి చేయబడినవి. పోర్ట్ బులిటి విధానం ద్వారా రేషన్ కార్డు దారులు ఏ చౌక ధరల దుకాణంలో అయినా బియ్యం పొందే విధంగా వెసులుబాటు కల్పించింది. 2024- 25 సంవత్సరానికి గాను జిల్లాలోని 334 గ్రామపంచాయతీలలో నర్సరీల ద్వారా 48 లక్షల 30 వేల మొక్కలు లక్ష్యంగా నిర్దేశించగా పూర్తి చేయబడి 2025-25 సంవత్సరానికి గాను మొక్కలు నాటందుకు ప్రణాళిక సిద్ధం చేయబడ్డాయి. జిల్లాను ప్రగతి పథంలో నడిపించి అభివృద్ధి కోసం ఎల్లవేళల అంకితభావంతో పనిచేస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, పార్లమెంట్ సభ్యులు గెడం నాగేష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, శాసనమండలి సభ్యులు దండ విట్టల్, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజవర్గాల శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, కోవలక్ష్మి, ప్రజాప్రతినిధులు జిల్లా యంత్రాగానికి వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి ప్రజలకు స్వాతంత్ర సమరయోధులకు జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగాతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం భువనేశ్వర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అంజద్ పాషా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మధుకర్ అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ వివిధ అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సారంగాపూర్,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు గ్రామం రామ్ సింగ్ తండా వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్టను నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీస్ శాఖ పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పటిష్టంగా నిఘాను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సిబ్బందికి పలు కీలక సూచనలు ఆమె అందించారు.

## మండలానికి 391 ఇందిరమ్మ ఫేస్ 2 ఇండ్ల మంజూరు. 24 ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో రాజువీర్

**నేరేడిగొండ,02జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఆయా గ్రామాలకు 391 ఇందిరమ్మ పేస్ 2 ఇండ్ల మంజూరు అయినట్లు ఎంపీడీవో రాజు వీర్ తెలిపారు. తేజపూర్ గ్రామంలో 12 ఇండ్లు,మిగతా గ్రామాలకు 12 ఇండ్ల కు భూమి పూజ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు మిగతా 267 ఇండ్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలో అధికారులు జరుగుతూ ఇండ్లు మంజూరైన వారు ఎంపీడీవో ముందస్తు ఆదేశాల మేరకు భూమి చదును చేసుకోవాలని కోరారు. . మిగతా 267 ఇండ్లకు భూమి పూజ చేసి ప్రోసిడింగులు ఇస్తామని ఎంపీడీవో రాజు వీర్.తెలిపారు.ఘనంగా

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ

**ఆదిలాబాద్,02జూన్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ



వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ హాజరై ముందుగా ఎన్టీఆర్ చౌక్ లోని అమరవీరుల స్థూపం, జయశంకర్ స్టాచు వద్ద నివాళులర్పించి అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, శాసన సభ్యులు పాయల్ శంకర్, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, మార్కెట్ చైర్మన్ , వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.నార్నూర్ అస్పిరేషనల్బ్లాక్లో అత్యుత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# రాష్ట్ర కీర్తిని ప్రతిబింబించేలా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**మందమర్రి, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రతిబింబించేలా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం











పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను అంబరాన్నంటేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి, తెలంగాణ అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం దేవేందర్, సారంగపెల్లి రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ఏవో కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, బీఆర్ఎస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఓ రాజశేఖర్, మార్కెట్లోని బిజెపి జెండా వద్ద ఆ పార్టీ సీనియర్ నాయకుడు డివి దీక్షితులు, పాత బస్టాండ్ లో బిజెపి పార్టీ పట్టణ నాయకులు కోలేటి శివప్రసాద్, సిపిఐ కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజు, జనసేనా పార్టీ జిల్లా నాయకులు మాయ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో డివి దీక్షితులు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

**దస్తురాబాద్‌లో...**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సాయికుమార్, కేజీబీవీ లో స్పెషల్ ఆఫీసర్ తిరుమల,అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడిఓ రమేష్,ఐకేపీ కార్యాలయం లో ఏపీఎం గంగాధర్,జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్,,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ నాగరాజు, ప్రాథమిక పాఠశాల దస్తురాబాద్ లో ప్రధాన ఉపాధ్యాయులు కోట వేణు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్ టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఐలయ్య, అన్ని



గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండా లను ఎగురావేశారు.ఇట్టి కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ యాదవ రావు, ఎంపీడీఓ రమేష్, సీనియర్ సహాయకులు సంతోష్,ఎంపీవో రమేష్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్థిక రచన, ఆరోగ్య విస్తరణ అధికారి కన్నయ్య,, హెల్త్ సూపెర్వైసోర్ లలిత,సంతోష్,నాయకులు ,పంచాయతీ కార్యదర్శులు,రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భైంసా రూరల్‌లో...**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కమల,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు పటేల్,మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,ఆశ వర్కర్ విజయ,ఫీల్డ్ అసిస్టెంట్ విటల్,గ్రామస్తులు శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్,సయ్యద్ అహ్మద్,సాయినాథ్,అనిల్,రవి తదితరులు ఉన్నారు.

**రామకృష్ణాపూర్‌లో...**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రామకృష్ణా పూర్ పట్టణంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు పార్టీ నాయకులు కార్యకర్తలు, అనంతరం స్థానిక సూపర్ బజార్ లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, స్థానిక రామాలయం వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా ,11 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలకు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో బీర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసిఆర్ చేసిన పోరాటం ప్రజలు ఎన్నడు మరిచిపోరని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నీళ్లు నిధులు నియామకాలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీలు ఏకమై కెసిఆర్ పై కుటుంబ పాలన అందిస్తున్నారని అబద్ధపు ప్రచారాలు చేసి, ప్రజలకు అనేక మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలు విరక్తి చెందారని రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కౌటాలలో...**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కౌటాల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీలు,ప్రభుత్వ కార్యాలయాలు సోమవారం ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమోద్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ మహేందర్ రెడ్డి,ఎం ఇ ఓ ,హనుమంత్,అగ్రికల్చర్ కార్యాలయంలో ఏ ఓ,ప్రేమలత జెండా ఎగురవేసి,స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,మాజీ ఎంపీపీ విశ్వనాథ్,ఎంపిటీసీ లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**కాగజ్ నగర్‌లో ...**

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ సాధన కొరకు వీరోచిత పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాగజ్నగర్ పట్టణంలోని బస్టాండ్ వద్ద గల కోనేరు నిత్య అన్నదాన సత్రం ఎదుట సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాధన కొరకు అహర్నిశలు కృషిచేసి తన ఎమ్మెల్యే పదవికి రెండుసార్లు రాజీనామా చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కావేటి సమ్మయ్యను కొనియాడారు, ఈ సందర్భంగా ఆయన తన అనుచరులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాగజ్నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంటి వద్ద సోమవారం సిరిపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి రెండు గుర శ్యామ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను అలాగే బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ సాధన కొరకు అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

**మందమర్రిలో...**

మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకట స్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలను చూసి చలించిన సోనియా గాంధీ, ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా మనకు తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. కాక వెంకట స్వామి తెలంగాణ కోసం పోరాటం చేసి తుపాకీ తూటా తగిలినప్పటికి కూడా లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప నాయకుడు కాక వెంకట స్వామి అని అలాగే వారి తనయులు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో ఉన్న వ్యక్తి వివేక్ వెంకటస్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మామడలో...**

మండలంలోని దిమధుర్తి గ్రామం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్న దిమ్మదుర్తి. గ్రామ పెద్ద మనుషులు.సర్పంచ్. వార్డ్ మెంబర్లు. సెక్రెటరీ. గ్రామ ప్రజలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు.

**రామకృష్ణాపూర్‌లో...**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సీపీఐ పార్టీ కార్యాలయము రామకృష్ణాపూర్ లో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకయాల లింగయ్య అమరవీరుల స్థూపానికి నివళ్ళు అర్పించడం జరిగింది ఈ సంధర్బంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ.. నీళ్ళు నిదులు నియామకాల మీద జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పలకులు ఆదిశగా అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అమర వీరుల ఆకాంక్షలు నెరవేరడం లేదు అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్, నక్క వెంకటాస్వామి, నాయకులు గొపు సారయ్య, మారాపెల్లి రవి, మామిడి గోపీ, గుమాస మల్లేష్, మాదసు శంకర్, చిరంజీవి, ఈగూడ మొండి, పోతార్ల రాములు, దుర్గం దేవదాసు, గుడిసెల గురవయ్య, కౌడగానీ సాంబయ్య తదితరాలు పాల్గోన్నారు.

**బెల్లంపల్లిలో....**

బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అలాగే రైల్వే స్టేషన్ ఏరియా వద్ద గల జెండా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయ్యల ఏమాజీ జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంచుతూ పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యులు అందరూ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ మాట్లాడుతూ జూన్ 2%-%2014 వ తేదీన ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడం జరిగిందని అలాగే ఎంతో మంది అమరవీరుల ప్రాణాలు త్యాగానికి గుర్తుగా మనం సాధించుకున్నటువంటి తెలంగాణ గురించి వివరించడం జరిగింది. ప్రత్యేక రాష్ట్ర సాధనకై చేసినటువంటి రాస్తారోకోలు, పోలీస్ దెబ్బలు తింటూ జైళ్ల పాలవుతూ అంతేకాకుండా ఇంటిని కూడా కాదనుకుంటూ రహదారులపై నిరాహార దీక్షలు చేస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధనకై పోరాడారని విద్యార్థులు వారి కుటుంబ భవిష్యత్తు ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తుని వారి కుటుంబంగా భావించి వారి ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రం కోసమే పని చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అమరుల కుటుంబాలకు ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లు, రైల్వే స్టేషన్లను రాష్ట్రలో చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రత్యేకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కల్లెపల్లి నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్,పట్టణ కార్యదర్శి మహేష్, కార్యకర్తలు,నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**కెరమెరిలో....**

మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భూమేశ్వర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అంజద్ పాషా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మధుకర్ అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ వివిధ అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల
# సకల జనుల సమ్మె కీలక పాత్ర పోషించింది
## - మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్

**రామకృష్ణాపూర్, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మందమర్రి ఏరియా రామకృష్ణపూర్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జీఎం జి. దేవేందర్ హాజరై ఠాగూర్ స్టేడియంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి, ప్రొఫెసర్



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతమైన జనగణమన అదే విధంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు, అనంతరం ఠాగూర్ స్టేడియం నుండి రామాలయం సెంటర్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు రన్ ఫర్ తెలంగాణ నిర్వహించారు, అనంతరం స్థానిక రామాలయం వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనకై అసువులు బాసిన తెలంగాణ అమరవీరులకు పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని ప్రాణాల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కై సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికీ 11 సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచెస్ సెక్రెటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఇడి రాజన్న, సివిల్ ఎస్ఈ రాము, డివైపిఎం ఎం.డి ఆసిఫ్, రెస్క్యూ ఇంచార్జ్ రామ్మోహన్, సివిల్ డివై ఎస్ఈ ఎస్ శ్రీధర్, ఇతర ఉన్నత అధికారులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## టీఎస్ సీడ్ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే

**నిర్మల్ జూన్ 2, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ రూరల్ మండలం చిట్యాల్ గ్రామంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి టీఎస్ సీడ్ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి జిలుగు, సహా తదితర విత్తనాలను రైతులకు అందజేశారు. రైతులు మేలు రకమైన విత్తనాలను నాటి లబ్ధి పొందాలని సూచించారు.





నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను అన్ని విధాల ఈ ప్రభుత్వం మోసగిస్తుందని, వడ్ల కొనుగోలు లో గత ప్రభుత్వం మాదిరి ఈ ప్రభుత్వం కూడా దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, జమాల్, సరికెల గంగన్న, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు అనిల్, సత్యం చంద్రకాంత్, మౌలానా, సాయిరెడ్డి, హుస్సేన్, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం
## కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ

**కాగజ్నగర్, జూన్ 2 , సూర్య మేజర్ న్యూస్:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతునది. ఈ కార్యాక్రమాన్ని జూన్ 2 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావన్ని పురస్కరించుకొని లాంఛనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అందులో భాగంగానే ఈరోజు సోమవారం నియోజకవర్గం స్థాయిలో కాగజ్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్, పాల్వాయి హరీశ్ బాబు చేతుల మీదుగా ఎంపిక చేయబడిన 10 మంది రైతులకు నాణ్యమైన వరి, కంది మరియు పెసర పంటల విత్తనాలను కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శివకృష్ణ కోట మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది అలాగే జూన్ 3వ తేదీన కాగజ్ నగర్ డివిజన్ లో గల అన్ని మండలాల్లో ఎంపిక చేయబడిన రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారుల సమక్షంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. కావున రైతు సోదరులు







కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు , జిల్లా వ్యవసాయ అధికారి, .శివకృష్ణ కోట, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కేవీకె బెల్లంపల్లి, శాస్త్రవేత్తలు. ఐ.తిరుపతి, . మనోహర్, కాగజ్ నగర్ డివిజన్ ఏ డి ఏ రామకృష్ణ, కాగజ్ నగర్ , ఎంపిడిఓ కోట ప్రసాద్, వివిధ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో చేసిన సేవకు ఉత్తమ సేవా పథకానికి ఎంపికైన సీఐ రాజేంద్రప్రసాద్

**కాగజ్నగర్ ,జూన్ 2, సూర్య మేజర్ న్యూస్:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మక (సేవా పథకం) కై ఎంపికైన పల్నాటి రాజేంద్రప్రసాద్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కి కాగజ్నగర్ పట్టణ ప్రజలుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈమధ్య కొంతకాలం కాగజ్నగర్ పట్టణ ఎస్‌హెచ్ఓ గా పనిచేసి అందరి మన్ననలను పొంది విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఇటీవలనే బదిలీపై హైదరాబాదుకు వెళ్లారు. ఆయన గతంలోఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుదీర్ఘకాలం పాటు ఎస్సైగా , సిఐగా పనిచేశారు. రాబోయే కాలంలో ఆయన పోలీస్ శాఖలో అంకితభావంతో పనిచేస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతున్న ప్రజలు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఫోరం ఆధ్వర్యంలో డిమాండ్

**భైంసా టౌన్,జూన్ 02,సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు మాట్లాడుతూ వేల మంది విద్యార్థుల ప్రాణ త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం, కానీగత 12 ఏళ్లుగా ఉద్యమ కారుల కుటుంబాలకు చేసింది ఏమి లేదు కేవల పది కేజీల పూలు జల్లి నివాళులర్పించిచేతులు దులుపుకుంటున్నారు. ఒక్కప్పుడు నిధులు, నీళ్లు, నియామకాల కోసం, మాత్రమే కాదు పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేశామని అన్నారు. కానీ నేడు స్వరాష్ట్రంలో సొంత పాలకులపై హక్కులు సాధించుకునేందుకు అడుక్కునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోగొట్టుకున్న తల్లుల ఘోష గత ప్రభుత్వానికి వినిపించలేదు, వాళ్ళ ఉషూరు తగిలి ఆ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన వారని ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకుంటారని ప్రభుత్వాన్ని మార్చుకుంటే,ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మీనమేషాలు లెక్క పెడుతున్నారని అన్నారు.. తెలంగాణలో దోచుక్కున డబ్బు విదేశాల్లో ఎక్కడ దాచుకుంటున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత పాలకులు అలా చేస్తే.., ప్రస్తుత పాలకులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒక్క సంవత్సరంలోగా ఉద్యమకారులను ఆదుకుంటారని ఆశపడ్డాం కానీ మా ఆశలు అడియాశలు చేస్తున్నారని డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ అన్నారు. ఎప్పుడూ మాట్లాడినా 6 గ్యారెంటీల గురించే తప్పా ఉద్యమకారుల గురించి వాళ్ళ నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదని అన్నారు. ఎంత సిగ్గు చేటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా ఒక ప్రకటన చేయక పోతే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని జిల్లా కార్యదర్శి చాకేటి లస్మన్న హెచ్చరించారు. ఉద్యమాలు మాకు కొత్త కాదని, అమరవీరుల సాక్షిగా శభథం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల రాంచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పుండలిక్ రావు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు అటవీ శాఖ ఉపక్షేత్రాధికారి నాజిర్ ఖాన్

**సారంగాపూర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సారంగాపూర్ మండల అటవీ శాఖ ఉపక్షేత్రాధికారి నాజిర్ ఖాన్



హెచ్చరించారు. టేకు దుంగల అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆదివారం రాత్రి సమాచారం అందడంతో లింగాపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు అయన తెలిపారు. ట్రాక్టర్ డ్రైవరు కూలీలు పారిపోగా ట్రాక్టర్ లో తనిఖీ చేయగా15 టేకు దుంగలు లభించగా విచారణ కొరకు నిర్మల్ అటవీ కార్యాలయానికి తరలించినామని టేకు దుంగలు బోత్ అటవీ ప్రాంత శివారు నుండి తీసుకువచ్చారని వాటి విలువ ఒక లక్ష 6 వేల రూపాయల వరకు ఉంటుందని,అక్రమంగా కలప తరలించిన ట్రాక్టర్ స్వర్ణ గ్రామానికి చెందినదిగా గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పూర్తి విచారణ చేపడుతున్నట్లు అటవీ క్షేత్ర అధికారి జీవి రామకృష్ణారావు తెలిపారు. ఈ దాడుల్లో సారంగాపూర్ మండల అటవీ శాఖ ఉపక్షేత్రాధికారి నాజీర్ ఖాన్, వెన్నెల సంతోష్ భూమేష్ పాల్గొన్నట్లు అయన తెలిపారు.

## సాకేరలో ఘనంగా భీమన్న జాతర

**సోన్, జూన్ 2 సూర్య మేజర్ న్యూస్:** మండలం లోని సాకేర గ్రామంలో భీమన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి జలాలతో భీమన్న దేవుని గజాలను జలాభిషేకం చేసి ఆలయంలో ప్రతిష్టించారు. భక్తులు భీమన్న దేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఇందులో ఆదివాసి నాయక్ పోడ్ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వశిష్ట హైస్కూల్లో సి వి సాట్ స్కాలర్ షిప్ అడ్మిషన్ టెస్ట్

**సోన్, జూన్ 2 సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ లో గల వశిష్ట హైస్కూల్లో సి వి సాట్ స్కాలర్షిప్ అడ్మిషన్ టెస్ట్ ఈనెల 5వ తేదీన, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా విద్యార్థులు 75% వరకు ఫీజు మాఫీతో ఐఐటి, జేఈఈ, నీట్, ఒలంపియాడ్ కోర్సులకు ప్రాముఖ్యత కలిగిన శిక్షణను పొందే అవకాశం కల్పించబడుతుందని,ఈ పరీక్ష 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుందని,ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .